

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | ఆదివారం 01 నవంబర్ 2026 | సంపుటి : 01, సంచిక : 41 | పేజీలు : 04, వెల రూ.2

రాప్తాడు ఘటనపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి




- ఇస్రో శాస్త్రవేత్తలకు వైఎస్ జగన్ అభినందనలు
- అనంతపురం జిల్లా రాప్తాడు జెడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థినిపై జరిగిన దాడిని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. జీఎస్ఎల్వీ ఎఫ్18 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంపై వైఎస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు.

అనంతపురం జిల్లా రాప్తాడు జెడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థినిపై జరిగిన దాడిని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. మిగతా 2లో

- అర్నబ్ తుపాను బాధితుల కోసం ఎన్‌బీఐ భారీ విరాళం
- ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 5.01 కోట్లు అందజేత
- సీఎం చంద్రబాబుకు చెక్ అందించిన ఎస్‌బీఐ ప్రతినిధులు
- ఏపీ సర్కార్ కీలక నిర్ణయం.. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు పారితోషికం పెంపు..
- రాప్తాడు ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి.. కఠిన చర్యలకు ఆదేశం
- అనంతపురం జిల్లా రాప్తాడులో విద్యార్థినిపై దాడి
- ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- తరగతి గదిలో రంపంతో బాలికపై ఉన్మాది అమానుష దాడి
- నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశం
- బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి
- అర్నబ్ తుపాను కారణంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ముందుకు వచ్చింది.

ఏపీకి ఎస్‌బీఐ ఆపన్నహస్తం..
రూ. 5 కోట్ల భారీ విరాళం

విరాళంపై ఎస్‌బీఐకి కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి



అర్నబ్ తుపాను కారణంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ముందుకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలకు తమ వంతు మద్దతుగా ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 5 కోట్ల 1 లక్ష రూపాయల భారీ విరాళాన్ని అందించింది.నేడు అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో మిగతా 2లో

అక్రమాలు నిరూపిస్తే రాజీనామా చేస్తా..
జగన్‌కు మంత్రి సత్యకుమార్ ఛాలెంజ్



- మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- రాజకీయాల్లో జగన్ ఓ శకుని అని... తెరవెనుక శిఖండిలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.

మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజకీయాల్లో జగన్ ఓ శకుని అని... తెరవెనుక శిఖండిలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మున్సిపల్ ఎన్నికల్లో తనపై అక్రమాలు నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తా అంటూ సవాల్ విసిరారు. మరో 24 గంటల్లో వైసీపీ భూస్థాపితం ఖాయమని.. మిగతా 2లో..

కాంగ్రెస్ హయాంలో పటేల్‌కు దక్కాల్సిన గౌరవం దక్కలేదు

- ప్రజల జ్ఞాపకాల నుంచి పటేల్ ను చెరిపేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ఆరోపణ
- దేశ సమైక్యతకు పటేల్ కృషి చేశారన్న అమిత్ షా
- అవిభాజ్య భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని వ్యాఖ్య
- పలువురు నాయకులు కలిసి జీవితకాలంలో సాధించలేని పనులను పటేల్ తక్కువ సమయంలోనే పూర్తి చేశారన్న షా



సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు దక్కాల్సిన గౌరవం కాంగ్రెస్ పాలనలో లభించలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆయనను పక్కనపెట్టి, ప్రజల జ్ఞాపకాల నుంచి చెరిపేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రయత్నించిందని ఆరోపించారు. మిగతా 2లో

ఇస్రో మరో ఘనత.. నింగిలోకి దూసుకెళ్లిన ఎన్‌వీఎస్-03 శాటిలైట్

- ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో
- భారత నావిగేషన్ వ్యవస్థ 'నావ్‌ఐసీ'కి పెరగనున్న బలం
- కనీస కార్యాచరణకు అవసరమైన 4 ఉపగ్రహాల మైలురాయి పూర్తి
- దేశీయంగా అభివృద్ధి చేసిన అణు గడియారం ఈ ఉపగ్రహంలో మరో ప్రత్యేకత
- పౌర, సైనిక అవసరాలకు స్వదేశీ నావిగేషన్ సేవలు బలోపేతం



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో కీలక విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. దేశీయ నావిగేషన్ వ్యవస్థ 'నావ్‌ఐసీ' (ఫ్రీజ×జ)ను బలోపేతం చేసే లక్ష్యంతో చేపట్టిన ఎన్‌వీఎస్-03 ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. మిగతా 2లో

పటేల్ చొరవతో హైదరాబాద్ స్టేట్‌కు విముక్తి



- దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంలో కాంగ్రెస్ పార్టీలోని మెజారిటీ సభ్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ మొదటి ప్రధానమంత్రి కావాలని సంపూర్ణ మద్దతు ప్రకటించారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి గుర్తు చేశారు.
- నాటి నెహ్రూ కుటుంబం అంతర్గత ప్రజాస్వామ్యాన్ని కాలరాసి మొదటి 'ఓటు చోరీ'కి పాల్పడి ఏమాత్రం ప్రజా మద్దతు లేని నెహ్రూను ప్రధాని పీఠంపై కూర్చోబెట్టిందని విమర్శించారు.

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంలో కాంగ్రెస్ పార్టీలోని మెజారిటీ సభ్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ మొదటి ప్రధానమంత్రి కావాలని మిగతా 2లో

- తుమ్మిడిహెట్టి విషయంలో గత ప్రభుత్వం నిబద్ధతతో పనిచేయలేదని మహారాష్ట్ర సీఎం అన్నారు
- 152 మీటర్ల ఎత్తు వల్ల ముంపు, భూ అవసరాలపై తామే సొంతంగా సర్వే చేస్తామని చెప్పారు
- కాళేశ్వరం బరాజ్‌ల పునరుద్ధరణ చేయక తప్పదన్న ముఖ్యమంత్రి
- పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అడ్డుపడు కేసీఆరే అని ఆరోపణ
- డిసెంబర్ 9లోగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ
- గోదావరి జలాల గరిష్ట వినియోగం లక్ష్యంగా చేపట్టిన తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రంగా తప్పుపట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు.
- బరాజ్ నిర్మాణంతో మహారాష్ట్ర ప్రాంతంలో ముంపునకు గురయ్యే భూముల లెక్కలు తప్పని, పరిహారం విషయంలో నిబద్ధతతో వ్యవహరించలేదని ఆక్షేపించారని తెలిపారు.
- 'గత ప్రభుత్వం 148 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మాణానికి చేసుకున్న ఒప్పందం విషయంలో ఉల్లంఘనలున్నాయి. తెలంగాణ సర్వే చేసి నిర్మాణానికి అవసరం ఉంటుందని తెలిపిన భూసేకరణ, తదనంతరం మా పరిశీలనలో పెరిగింది.

గత ప్రభుత్వాన్ని ఫడ్నవీస్ తప్పుపట్టారు

ముంపు లెక్కలు తప్పని, పరిహారం ఇవ్వలేదు



గోదావరి జలాల గరిష్ట వినియోగం లక్ష్యంగా చేపట్టిన తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రంగా తప్పుపట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. బరాజ్ నిర్మాణంతో మహారాష్ట్ర ప్రాంతంలో ముంపునకు గురయ్యే భూముల లెక్కలు తప్పని, పరిహారం విషయంలో నిబద్ధతతో వ్యవహరించలేదని ఆక్షేపించారని తెలిపారు. 'గత ప్రభుత్వం 148 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మాణానికి చేసుకున్న ఒప్పందం విషయంలో ఉల్లంఘనలున్నాయి. తెలంగాణ సర్వే చేసి నిర్మాణానికి అవసరం ఉంటుందని తెలిపిన భూసేకరణ, తదనంతరం మా పరిశీలనలో పెరిగింది. ముంపునకు గురయ్యే భూమికి ఇస్తామని చెప్పిన పరిహారాన్ని మిగతా 2లో

స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు



- మున్సిపల్ ఎన్నికల వేళ అధికార కూటమిపై పేర్ని నాని విమర్శలు
- తప్పుడు మార్గాల్లో ఏకగ్రీవాలు చేసుకుంటున్నారని మండిపాటు
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శ

రేపు మున్సిపల్ ఎన్నికలు జరగనున్న వేళ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఈ క్రమంలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని అధికార కూటమి దుర్మార్గాలకు పాల్పడుతోందని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు.మచిలీపట్నంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ... తప్పుడు మార్గాల్లో ఏకగ్రీవాలు సాధించి, కూటమి బలంగా ఉందని మిగతా 2లో

చిన్నారి చెల్లిని క్లాస్ రూములో నెత్తుటి మడుగులో చూశాక కన్నీళ్లు ఆగడం లేదు

రాప్తాడులో బాలికపై దాడిని తీవ్రంగా ఖండించిన మంత్రి లోకేశ్

- ఆడపిల్లల భద్రతకు భంగం కలిగిస్తే ఉక్కుపాదంతో అణిచేస్తామని హెచ్చరిక
- పాఠశాల తరగతి గదిలో విద్యార్థినిపై రంపంతో దాడి చేసిన ఉన్మాది
- ధర్మవరం సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఘటనపై సీఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి, కఠిన చర్యలకు ఆదేశాలు



అనంతపురం జిల్లా రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన అమానుష దాడిపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, గుండె బరువెక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. "చిన్నారి చెల్లిని క్లాస్ రూములో నెత్తుటి మడుగులో చూశాక మిగతా 2లో

రేవంత్ కోసం 2 వేల ఇళ్లు కూల్చేస్తారా



మియాపూర్ భూములను కాపాడింది మేమే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోకాపేట భూముల వేలం, రోడ్డు అలైన్‌మెంట్ మార్పు, ఇళ్ల కూల్చివేత అంశాలపై మిగతా 2లో

విద్యార్థినిపై దాడి అమానుషం..
నిందితుడిని వదలొద్దు

సమాజంలో ఇలాంటి దాడులకు చోటు లేదు

- రాప్తాడులో విద్యార్థినిపై దాడి ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన
- నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశం
- బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై అనంతపురం కలెక్టర్‌తో ఆరా
- విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా



అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన దాడి ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. తరగతి గదిలోకి చొరబడి ఓ ఉన్మాది విద్యార్థినిపై మిగతా 2లో

గత ప్రభుత్వాన్ని ఫడ్నవీస్ తప్పుపట్టారు

గత ప్రభుత్వం చెల్లించలేదు. పరిహారం విషయంలో నిబద్ధతతో వ్యవహరించలేదు. ఒప్పందాల అమలు విషయంలో తెలంగాణ ట్రాక్ రికార్డు అంత బాగాలేదు అని ఫడ్నవీస్ నాతో అన్నారు..' అని ముఖ్యమంత్రి వివరించారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగం విషయంలో తీసుకుంటున్న చర్యలు, ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రితో జరిపిన చర్చల సారాంశాన్ని వివరించారు.

తుమ్మిడిహెట్టిపై నిబద్ధతతో ఉన్నాం..

'తుమ్మిడిహెట్టి బరాజ్‌ని 152 మీటర్ల ఎత్తుతో చేపడితే తెలంగాణకు ఒనగూరే ప్రయోజనాలను ఫడ్నవీస్‌కు వివరించా. 148 మీటర్ల ఎత్తుపై గతంలో చేసుకున్న ఒప్పందాలను పునఃపరిశీలించేందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. గోదావరి నీటి వినియోగానికి సానుకూలత తెలిపారు. అయితే 152 మీటర్ల ఎత్తులో ఉండే ముంపు, నీటి లభ్యత అంశాలపై తామే స్వయంగా సర్వే నిర్వహిస్తామని అన్నారు. గత ప్రభుత్వం సమర్పించిన భూ సర్వే వివరాలు తప్పులతడకగా ఉన్నందున భూముల ముంపుపై మేమే సొంతంగా సర్వే నిర్వహిస్తామని, తెలంగాణ చెబుతున్న అంశాలపై నిజ నిర్ధారణ నివేదికలు తామే తయారు చేస్తామని, పరిహారం లెక్కలు తామే తేలుస్తామని ఫడ్నవీస్ చెప్పారు. తుమ్మిడిహెట్టి నిర్మాణం చేయాలన్న ఉద్దేశమే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేదు. అందుకే పదేళ్లు గాలికొదిలేశారు. మేము మాత్రం తుమ్మిడిహెట్టి నిర్మాణానికి నిబద్ధతతో ఉన్నాం. మహారాష్ట్రతో అంగీకారం కుదిరాక గోదావరి నీటిని నేరుగా ఎల్లంపల్లికి తరలించాలా? లేక సుందిళ్ల నుంచి ఎల్లంపల్లికి తరలించాలా? అనేది నిర్ణయిస్తాం..' అని సీఎం చెప్పారు.

కేంద్రం సూచనల మేరకే కాళేశ్వరం పునరుద్ధరణ

'కాళేశ్వరం బరాజ్‌ల పునరుద్ధరణ విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి వివక్ష లేదు. ప్రభుత్వ సంపదతో నిర్మించిన బరాజ్‌లను పునరుద్ధరించాల్సిందే. దీనికి మార్గాలు అన్వేషిస్తున్నాం. మేడిగడ్డ సహా మిగతా రెండు బరాజ్‌లు కూడా ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. వీటిలో నీటిని నిల్వ చేసే పరిస్థితి లేదు. నిర్మాణం పూర్తయిన ప్రాజెక్టులు అయితే వాటి నిర్వహణ, మరమ్మతుల బాధ్యత కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ చూసుకుంటుంది. కానీ ఇవి ఇంకా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులే. దీంతో వాటి పునరుద్ధరణ బాధ్యత రాష్ట్రానిదే. అయితే కేంద్ర ఏజెన్సీల సూచనల మేరకు పునరుద్ధరణ విషయంలో ముందుకు వెళతాం. సాంకేతిక నిపుణులు ఇచ్చే సలహాలనే అనుసరిస్తాం.

నీటిని నిల్వ చేయకుండా ఎత్తిపోతలు ఎలా..?

మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కృత్రిమ కరువును సృష్టిస్తోందని కేటీఆర్, హరీశ్‌రావు ఆరోపిస్తున్నారు. కానీ మేడిగడ్డ బరాజ్‌లో కనీస నీటి నిల్వ ఉంటేనే నీటిని ఎత్తిపోయడానికి సాధ్యమవుతుంది. నీటి ప్రవాహం నుంచి నీళ్లను ఎలా ఎత్తిపోస్తాం? ఒకవేళ మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోసినా అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల్లో నీటిని నిల్వ చేసే పరిస్థితి లేదు. అక్కడి నుంచి నీళ్లు మళ్లీ వెనక్కి వెళ్లాల్సిందే..' అని రేవంత్ ధ్వజమెత్తారు.

పోలవరం--బనకచర్ల ప్రతిపాదన కేసీఆర్‌దే..

'గోదావరి జలాలను ఏపీ ప్రభుత్వం మళ్లించుకుంటోందని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమన్న చందంగా కేటీఆర్, హరీశ్ వ్యాఖ్యానిస్తున్నారు. మెడ మీద తలకాయ ఉన్న ఏ రాజకీయ నేతైనా తన సొంత రాష్ట్ర ప్రయోజనాలను పక్కన బెట్టి, పొరుగు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతారా? భద్రాచలం దిగువన లభ్యతగా ఉండే గోదావరి జలాలను మళ్లించుకునేలా పోలవరం--బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే. అసెంబ్లీ సాక్షిగా భద్రాచలం దిగువన ఉన్న మిగులు నీటిని వాడుకోమని ఉచిత సలహా చంద్రబాబుకు ఇచ్చింది కేసీఆరే..' అని సీఎం ఆరోపించారు. (అందుకు సంబంధించిన వీడియోను చూపించారు) 'కృష్ణా పరీవాహక ప్రాంతాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టులను పదేళ్ల హయాంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా పండబెట్టింది. కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, పాలమూరు--రంగారెడ్డి సహా ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. జూరాల నుంచి నీటిని తీసుకునేలా చేపట్టిన కొడంగల్ ఎత్తిపోతలను రద్దు చేశారు.

ఏపీకి ఎస్‌బీఐ ఆపన్నహస్తం.. రూ. 5 కోట్ల భారీ విరాళం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎస్‌బీఐ ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా ఎస్‌బీఐ మేనేజింగ్ డైరెక్టర్ అమర రామ్మోహన్ రావు విరాళానికి సంబంధించిన చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. తుపాను బాధితులను ఆదుకునేందుకు ఉదారంగా స్పందించి, భారీ విరాళం అందించినందుకు ఎస్‌బీఐ యాజమాన్యానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.సీఎంను కలిసిన వారిలో ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ సీజీఎం సుశీల్ కుమార్, జీఎం కుందన్ జ్యోతి, ఏజీఎం షేక్ షమీన్ భాను తదితరులు ఉన్నారు.

అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన అమానుష దాడి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. తరగతి గదిలోనే ఓ ఉన్మాది రంపంతో బాలికపై దాడికి పాల్పడటం అత్యంత దారుణమని అన్నారు. ఈ ఘటన తెలిసిన వెంటనే ఆయన అధికారులతో మాట్లాడారు.దాడిలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని, ఆమెకు అందుతున్న చికిత్స వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. ఈ అమానుష ఘటనకు పాల్పడిన నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నిందితుడికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి పారితోషికాన్ని పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా కేటగిరీల వారీగా గతంలో ఉన్న పారితోషికంలో మార్పులు చేస్తూ జీవో జారీ చేసింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి వివిధ కారణాలతో ప్రమాదం సంభవిస్తే ఇచ్చే పరిహారంలోనూ మార్పులు చేసింది. ఈ మేరకు జీవో నంబర్ - 1345,1346లను మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ జారీ చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ హైస్కూలులో పదో తరగతి విద్యార్థినిపై ఉన్మాది దాడి ఘటన పట్ల సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల తరగతి గదిలో విద్యార్థినిపై రంపంతో అత్యంత అనుమానుషంగా దాడి చేయడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.తీవ్ర గాయాలపాలైన విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ బాలికకు అందుతున్న చికిత్స గురించి ఆరా తీశారు. ఈ దాడికి పాల్పడిన నిందితుడిని వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని జిల్లా పోలీసు అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

రాప్తాడులో విద్యార్థినిపై ఉన్మాది అమానుష దాడి పట్ల హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై అనంతపురం జిల్లా ఎస్పీతో మాట్లాడి, ఈ దాడి వివరాల గురించి మంత్రి ఆరా తీశారు. ఈ దాడిలో తీవ్ర గాయాల పాలైన విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి అనిత ఆదేశించారు.

ఉన్మాదులను ఉక్కు పాదంతో అణిచేస్తాం

ఉక్కు పాదంతో అణిచేస్తామని ఉన్మాదులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రాప్తాడు హైస్కూలులో విద్యార్థినిపై ఉన్మాది దాడి ఘటనపై ఆయన స్పందించారు. చిన్నారి చెల్లిని క్లాస్ రూమ్‌లో నెత్తుటి మడుగులో చూశాక కన్నీళ్లు ఆగడం లేదని అన్నారు. గుండె బరువెక్కిందని తెలిపారు.రాప్తాడులో ఉన్మాది ఘాతుకం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఆడపిల్లలు, మహిళల వైపు కన్నెత్తి చూడాలంటే భయపడేలా చేస్తామని హెచ్చరించారు. పిల్లల భద్రత పట్ల నిర్లక్ష్యం వహించే వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.నేను విశ్రమించను" అని ఆయన స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఇదే సంకల్పంతో పనిచేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. గత నాలుగు రోజులుగా టెలీకాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు, క్షేత్ర స్థాయి పర్యటనలతో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.ఇవాళ పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు ప్రాంతంలో రెండో రోజు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లే ముందు కూడా ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యుత్, రహదారులు, సమాచార వ్యవస్థల పునరుద్ధరణలో సాధించిన పురోగతిని అధికారులు ఆయనకు వివరించారు. ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయి సిబ్బందితో మాట్లాడుతూ పనుల పురోగతిని తెలుసుకుంటుండటంతో, యంత్రాంగం మొత్తం యుద్ధప్రాతిపదికన పనిచేస్తోంది.

యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

తుపాను కారణంగా అతలాకుతలమైన వ్యవస్థలను తిరిగి గాడిన పెట్టేందుకు వివిధ శాఖలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ముఖ్యంగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన 5,404 గ్రామాలకు గాను, శుక్రవారం ఉదయం 10 గంటల నాటికి 4,881 గ్రామాలకు (దాదాపు 90%) విద్యుత్‌ను పునరుద్ధరించారు. దెబ్బతిన్న 552 సబ్‌స్టేషన్లలో 513 (93%) తిరిగి పనిచేయడం ప్రారంభించాయి. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా పునరుద్ధరించబడింది.అయితే, తుపాను తీవ్రత ఎక్కువగా ఉన్న కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పనులు ఇంకా కొనసాగుతున్నాయి.

పటేల్ చొరవతో హైదరాబాద్ స్టేట్‌కు విముక్తి

సంపూర్ణ మద్దతు ప్రకటించారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి గుర్తు చేశారు.అయితే నాటి నెహ్రూ కుటుంబం అంతర్గత ప్రజాస్వామ్యాన్ని కాలరాసి మొదటి 'ఓటు చోరీ'కి పాల్పడి ఏమాత్రం ప్రజా మద్దతు లేని నెహ్రూను ప్రధాని పీఠంపై కూర్చోబెట్టిందని విమర్శించారు. ఒకవేళ ఆనాడే పటేల్ ప్రధాని అయి ఉంటే దేశ రూపురేఖలు, ముఖచిత్రం పూర్తిగా మారిపోయేవని, దేశం ఎదుర్కొన్న ఎన్నో సంక్లిష్ట సమస్యలకు శాశ్వత పరిష్కారం దక్కేదని పేర్కొన్నారు. భారత దేశ ఉక్కు మనిషి, అఖండ భారత నిర్మాత సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి (రాష్ట్రీయ ఏక్తా దివస్) కార్యక్రమం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని అధికారికంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ పేరుతో దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో, గ్రామగ్రామాన బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ లోపాయికారీ ఒప్పందాలు, స్వార్థ రాజకీయ విధానాల వల్ల సంస్థానాల విలీన ప్రక్రియలో తీవ్ర గందరగోళం ఏర్పడిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. నాటి హోంమంత్రి సర్దార్ పటేల్ స్వతంత్రంగా, సాహసోపేత నిర్ణయాలు తీసుకుని 550కి పైగా సంస్థానాలను విజయవంతంగా భారత్‌లో విలీనం చేసి అఖండ భారతాన్ని ఆవిష్కరించారని కొనియాడారు.

స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు

చూపించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. "రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది. చంద్రబాబే అన్నీ గెలిచారని బిల్డప్ ఇచ్చుకోవడం కోసమే ఈ దుర్మార్గాలు చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు" అని పేర్ని నాని మండిపడ్డారు. బీసీ కుల గణన చేపట్టకుండా, ఓట్లు తక్కువగా ఉన్నాయని చూపిస్తూ రిజర్వేషన్లలో అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. పలు మండలాల్లో దళితులకు ఎంపీపీ సీట్లు రిజర్వ్ చేయలేదని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య ఘర్షణలు జరుగుతున్న నేపథ్యంలో పేర్ని నాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని వైసీపీ నేతలు అధికార పార్టీపై ఆరోపణలు చేస్తున్నారు. మరోవైపు, వైసీపీ నేతలే హింసను ప్రేరేపిస్తున్నారని టీడీపీ ఎదురుదాడి చేస్తోంది. ఇదిలా ఉండగా, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారుపోలీస్ జులుంతో నీచానికి ఒడిగడుతున్నారని మాజీ మంత్రి పేర్నినాని చెప్పారు. ఎవరికీ ఊపిరి తీసుకునే అవకాశం కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఏప్రిల్, మే నెలలో ఎందుకు ఎన్నికలు పెట్టలేదని ఆయన నిలదీశారు. శనివారం మచిలీపట్నంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు."అరాచకాలు, దుర్మార్గాలతో అన్ని ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. తప్పుడు మార్గాల్లో గెలిచి బలంగా ఉన్నామని చూపించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. పైపై మేకప్‌లు ఎన్నాళ్లు ఉంటాయి 2029లో ప్రజలు కచ్చితంగా చంద్రబాబు గాలి తీసేయడం ఖాయం. తప్పుడు మార్గాల్లో గెలిచి బలంగా ఉన్నామని చూపించుకునే ప్రయత్నాలు. చంద్రబాబు బుర్ర నిండా కుట్రలే. హైకోర్టు చంద్రబాబు ప్రభుత్వానికి గడ్డి పెట్టింది. గంట ముందే ఏజెంట్ నియామక పత్రాన్ని అందజేస్తే చాలని కోర్టు చెప్పింది.పోలింగ్ కేంద్రాలను ఆక్రమించుకునేందుకు పోలీసులను మోహరిస్తున్నారా శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు వ్యవసాయం సర్వనాశనం అయ్యింది. కూటమి ప్రభుత్వం ఒక చెత్త ప్రభుత్వం. తుపాన్ వస్తుందని వారం ముందే హెచ్చరికలు వచ్చినా పట్టించుకోలేదు. ఇప్పటివరకు విద్యుత్‌ను పునరుద్ధరించలేదు. తప్పుడు పోకడలతో చంద్రబాబు ఎన్నికలకు వెళ్తున్నారు. చంద్రబాబు ఓటుకు రూ.2 వేలు పంపించారని టీడీపీ నేతలే చెబుతున్నారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబంలో చిచ్చుపెట్టి చంద్రబాబు ఏం సాధిస్తారు అని పేర్ని నాని అన్నారు. "యలహంక ఆస్తి వైఎస్ జగన్ అత్తగారు డాక్టర్ సుగుణమ్మది. 20 ఏళ్ల క్రితం జగన్ కంపెనీ ఆ సథలాన్ని లీజుకు తీసుకుంది. కొనుగోలు వివరాలన్నీ డాక్యుమెంట్‌లో స్పష్టంగా ఉన్నాయి. ఈ నిర్మాణాల బిల్లులు, చార్జీలు కడుతున్నది జగన్ కంపెనీయే. లీజుకు తీసుకున్న స్థలంలో రెండు గెస్ట్ హౌస్‌లు కట్టారు. అధికారం కోసం ఎన్టీఆర్ ఇంట్లో చంద్రబాబు చిచ్చు పెట్టారు. వైఎస్ జగన్ కుటుంబంలో చిచ్చుపెట్టి చంద్రబాబు ఏం సాధిస్తారు చంద్రబాబు తన తమ్ముడికి 10 పైసల వాటా అయినా ఇచ్చారా చంద్రబాబు తన అక్కాచెల్లెళ్లకు ఏమైనా ఆస్తి ఇచ్చారా" అని అన్నారు.స్థానిక ఎన్నికల్లో ప్రజలకు చెప్పుకోవడానికి చంద్రబాబు వద్ద ఏమీ లేదని పేర్ని నాని అన్నారు. "ప్రజల మద్దతూ ఆయనకు లేదు. ఒకవైపు ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్రలు. మరోవైపు వైఎస్ జగన్ విషప్రచారాల కోసం కుట్ర. నామినేషన్లు వేయనీయకుండా ప్రతిపక్షాన్ని అడ్డుకున్నారు.

రాప్తాడు ఘటనపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వైఎస్ జగన్.. తరగతి గదిలోనే చైన్‌సాతో దాడి జరగడం అత్యంత దారుణమన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలు పూర్తిగా కుప్ప కూలిపోయాయనడానికి ఈ ఘటనే నిదర్శమన్నారు వైఎస్ జగన్. చంద్రబాబు జంగిల్‌రాజ్‌లో విద్యార్థినులకు కూడా రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. 'ఓ దుండగుడు ప్రభుత్వ పాఠశాలలోకి స్వేచ్ఛగా ప్రవేశించి విద్యార్థినిపై అత్యంత పాశవికంగా ఎలా దాడి చేయగలిగాడు, విద్యాలయాల్లో కూడా పిల్లలకు భద్రత కల్పించలేని ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఈ ఘటన అద్దం పడుతోంది. దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థిని కూడా గాయపడటం దురదృష్టకరం. పాలనను గాలికొదిలేసి రాజకీయ కక్షసాధింపులు.. రెడ్‌బుక్ రాజ్యాంగానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. చంద్రబాబు పాలనలో నేరస్థులకు చట్టమంటే భయం లేకుండా పోయింది.గాయపడిన విద్యార్థినులకు తక్షణమే అత్యుత్తమ అత్యవసర వైద్యసేవలు అందించాలి. బాధిత విద్యార్థినుల కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించాలి. పారదర్శక దర్యాప్తు జరిపి నిందితుడిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల భద్రతా ఏర్పాట్లను తక్షణమే సమీక్షించాలి. ఈ దారుణ ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తి బాధ్యత వహించాలి' అని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. జీఎస్ఎల్‌వీ ఎఫ్18 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంపై వైఎస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా.. 'ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు హృదయపూర్వక అభినందనలు.స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ నావిక్ బలోపేతంలో ఈ ప్రయోగం కీలక మైలురాయి. అత్యాధునిక అంతరిక్ష సాంకేతికతలో దేశ స్వావలంబనను మరింత బలోపేతం చేసే విజయం ఇది. ప్రజలకు కీలక సేవలు అందించడంలో ఈ ఉపగ్రహం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇస్రో శాస్త్రవేత్తల అంకితభావం, మేధస్సు, నిరంతర కృషి దేశానికే గర్వకారణం' అని పోస్టు చేశారు.

అక్రమాలు నిరూపిస్తే రాజీనామా చేస్తా.. జగన్‌కు మంత్రి సత్యకుమార్ ఛాలెంజ్

కూటమికి ప్రజలు బ్రహ్మరథం పడతారని ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే వాస్తవాలను వక్రీకరించి సొంత మీడియాతో తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.మేనమామగా కనీస బాధ్యత నెరవేర్చలేని జగన్.. ఇతరులకు నీతులు చెబుతారా అంటూ మంత్రి ధ్వజమెత్తారు. సొంత తల్లి, చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తికి విమర్శించే నైతిక హక్కు ఎక్కడుందని అన్నారు. వైశ్యులను రాజకీయ పావులుగా వాడుకోవడం వైసీపీ రాజకీయ రాక్షస క్రీడకు నిదర్శనమంటూ ఫైర్ అయ్యారు. చేనేత కార్మికులపై దాడులు చేసిన వైసీపీ నేతలు.. ఇప్పుడు కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. పచ్చి ఆర్థిక నేరగాడు జగన్ అని.. ప్రత్యర్థులు డబ్బులు ఖర్చుపెడుతున్నారని ఆరోపించడం విడ్డూరమన్నారు. వైసీపీ హయాంలో దళిత డాక్టర్ సుధాకర్ ఘటన, డోర్ డెలివరీ హత్యలను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. అనవసర వివాదాలు మానుకుని.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలకు ఏం చేశారో సమాధానం చెప్పాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.

చిన్నారి చెల్లిని క్లాస్ రూములో నెత్తుటి మడుగులో చూశాక కన్నీళ్లు ఆగడం లేదు

కన్నీళ్లు ఆగడం లేదు. ఉన్మాది ఘాతుకం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది," అని ఆయన అన్నారు. ఆడపిల్లలు, మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని, ఉన్మాదులను ఉక్కుపాదంతో అణిచివేస్తామని లోకేశ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. మహిళల వైపు కన్నెత్తి చూడాలంటేనే భయపడే వాతావరణం సృష్టిస్తామని ఆయన స్పష్టం చేశారు. పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించేవారు ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అసలేం జరిగిందంటే..

రాప్తాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి నేరుగా పదో తరగతి గదిలోకి ప్రవేశించి, అక్కడ ఉన్న విద్యార్థినిపై చెట్ల కొమ్మలు నరికే రంపంతో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో బాలిక ముఖం, తల, వీపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను రక్షించేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థినిపై కూడా దుండగుడు దాడి చేసి గాయపరిచాడు. ఈ ఘటనతో పాఠశాలలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. ఉపాధ్యాయులు వెంటనే పోలీసులకు సమాచారం అందించి, తీవ్రంగా గాయపడిన బాలికను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

పోలీసుల అదుపులో నిందితుడు

ఘటన జరిగిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేశారు. ధర్మవరం వైపు పారిపోతుండగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ధర్మవరం మండలానికి చెందిన యువకుడిగా గుర్తించారు. బాధితురాలికి అతను దగ్గరి బంధువేనని స్థానికులు చెబుతున్నారు. వ్యక్తిగత కక్షల కారణంగానే ఈ దాడి జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది అత్యంత అమానుషమైన చర్య అని పేర్కొన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని, ఆమె ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడా ఈ ఘటనపై స్పందించి, బాలికకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఆర్‌టీటీఐఎస్‌లోని సీసీ కెమెరాల ఫుటేజ్‌తో పంట నష్టం అంచనా ఎలా సాధ్యం? అని చంద్రబాబును వైఎస్ జగన్ నిలదీశారు. అర్నబ్ తుపాను ప్రభావిత జిల్లాల పార్టీ అధ్యక్షులతో గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల్లో తుపాను ప్రభావం, రైతులకు కలిగిన నష్టం... ప్రజలు, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వివరాలు తెలుసుకున్న వైఎస్ జగన్.... పార్టీ పరంగా చేపట్టాల్సిన, చేయాల్సిన వాటిపై నాయకులకు, శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలు, రైతులకు తోడుగా, అండగా నిలబడాలని, వారితో ఉన్నామన్న భరోసా కల్పించాలని సూచించారు. తడిసిన, రంగు మారిన ధాన్యం కొనుగోళ్లు జరిగేలా చూడాలని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఏమన్నారంటే.. అర్నబ్ తుపాను ఇంకా పూర్తిగా తగ్గలేదు. ఎక్కడా నష్టం అంచనా జరగలేదు.

విద్యార్థినిపై దాడి అమానుషం.. నిందితుడిని వదలొద్దు

దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ఇలాంటి అమానుష ఘటనలకు సమాజంలో చోటు లేదని స్పష్టం చేశారు.ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే పవన్ కల్యాణ్.. అనంతపురం జిల్లా కలెక్టర్‌తో ఫోన్

ఆ ఉన్మాదిని వదిలే ప్రసక్తే లేదు.. పరిటాల సునీత


అనంతపురం, అక్టోబర్ 31 దరువు న్యూస్ : రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన అమానుష దాడి తనను ఎంతో కలచి వేసిందని.. ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ ఘటనపై సమాచారం తెలిసిన వెంటనే ఆసుపత్రికి చేరుకున్న ఆమె, చికిత్స పొందుతున్న గోపికను చూశారు. అలాగే ఈ దాడిలో గాయపడిన మరో విద్యార్థిని, షాక్ గురైన మరో విద్యార్థిని పరామర్శించారు. గోపిక ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. అనంతరం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులతో మాట్లాడడంతో పాటు, ముఖ్యమంత్రి చంద్రబాబు గారిచే ఫోన్లో వారిని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి సంఘటన జరగడం.. అందునా అంత దారుణంగా దాడి చేయడం కలిచి వేసిందన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ తీవ్రంగా స్పందించారన్నారు. ముగ్గురు నేతలూ నేరుగా ఫోన్ చేసి ఘటనకు సంబంధించిన వివరాలను ఆరా తీశారని.. తీవ్ర ఆవేదనకు గురైన తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడారన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని గట్టి భరోసా ఇచ్చారు.



నిందితుడు ఎంతటి వాడైనా సరే, చట్టం ముందు కఠినంగా శిక్షిస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ యాక్షన్ అత్యంత వేగంగా, కఠినంగా ఉంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. విద్యార్థుల రక్షణ కోసం ఇకపై ప్రతి పాఠశాల ప్రాంగణంలో భద్రతా నియమాలను కఠినతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి మెరుగైన వైద్యంతో పాటు, ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను త్వరితగతిన అందిసామన్నారు. నియోజకవర్గంలో మహిళలు, బాలికల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు..

అభివృద్ధి, సంక్షేమ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఇదే లక్ష్యంతో రెండున్నరేళ్ల పాలన సాగింది
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, అక్టోబర్ 31 దరువు న్యూస్ : అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, వ్యవసాయ ప్రగతి లక్ష్యంగా రెండున్నరేళ్ల కూటమి పాలన సాగిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార పర్వం సందడిగా సాగింది. ఎమ్మెల్యే సునీతతో పాటు టీడీపీ నాయకులు, భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో కలిసి గ్రామాల్లో పర్యటించారు. కనగానపల్లి మండల జడ్పీటీసీ అభ్యర్థి సాకే పోతలయ్య, మామిళ్లపల్లి ఎంపీటీసీ అభ్యర్థి బట్టా అనిత, దాదులూరు ఎంపీటీసీ అభ్యర్థి తలారి శ్రావణి, తూముచర్ల ఎంపీటీసీ అభ్యర్థి యాతం పోతలయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆత్మకూరు మండలం సనప గ్రామంలో కూడా సునీత ప్రచారం సాగింది. ఆత్మకూరు జడ్పీటీసీ అభ్యర్థి బండి భారతి, స్థానిక ఎంపీటీసీ అభ్యర్థి పోతలయ్యకు మద్దతుగా హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి అప్పటికే అక్కడ ప్రచారం



నిర్వహిస్తుండగా ఆయనతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ కలిసి కూటమి అభ్యర్థుల గెలుపు కోసం రోడ్ షో నిర్వహించారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కనగానపల్లి మండలంలో గత రెండేళ్లలో జరిగిన రూ.80 కోట్లకు పైగా అభివృద్ధి పనులను వివరించారు. మండలంలో రూ. 32 కోట్లతో సిసి, తారు రోడ్లు, రూ. 80 లక్షలతో 3 హెల్త్ క్లినిక్‌లు, రూ. 2.60 కోట్లతో కేజీబీవీ జూనియర్ కాలేజీ అప్‌గ్రేడేషన్, తాగునీటి జ్యూపథకం నిర్వహణకు రూ. 1.20 కోట్లు వెచ్చించామన్నారు. ముఖ్యంగా దాదులూరులో రూ. 10 కోట్లతో నూతన ఇండస్ట్రియల్ పార్క్, మత్తవకుంట్ల సబ్‌స్టేషన్ కోసం రూ. 3.30 కోట్లు, కనకదాస కళ్యాణమండపానికి రూ. 60 లక్షలు, మరియు రెడ్డివారికుంట చెరువు మరమ్మతులకు రూ. 90 లక్షలు కేటాయించి పనులు పూర్తి చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం చేసిన ఈ రికార్డు స్థాయి ప్రగతిని చూసి ఓటేయాలని, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసిపికి ఈ స్థానిక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలంతా కలిసి గెట్టి బుద్ధి చెప్పాలని పరిటాల సునీత, ఎంపీ పార్థసారథి పిలుపునిచ్చారు. అంతేకాకుండా అభివృద్ధి సంక్షేమం విషయంలో కక్షలు కార్పన్యాలకు వెళ్లకుండా అన్ని పార్టీల నాయకులు కలసి రావాలని, మన గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న చావడి భవనానికి నిధులు కేటాయించి నూతన భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

బాలాజీ ఫార్మసీ కళాశాలలో కృత్రిమ మేధస్సు అంశంపై జాతీయ సదస్సు

అనంతపురం, అక్టోబర్ 31 దరువు న్యూస్ : స్థానిక బాలాజీ ఫార్మసీ కళాశాలలో "ఆరోగ్య సంరక్షణలో కృత్రిమ మేధస్సు.. రోగి భద్రత, రోగ నియంత్రణ కోసం కృత్రిమ మేధస్సు సమన్వయం" అనే అంశం మీద జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయ అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ ఆచార్య సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై నేటి సమాజంలో కృత్రిమ మేధస్సు అన్ని రంగాల్లో విస్తరిస్తోందనీ, ఔషధ రంగంలో సమాజానికి ఉపయోగపడే విధంగా ఫార్మసిస్టులు కూడా ఈ కృత్రిమ మేధస్సును వినియోగించి నూతన ఆవిష్కరణలను చేయాలని సూచించారు. కార్యక్రమంలో బెంగళూరు ఎంఎస్ రామయ్య యూనివర్సిటీ, ఫార్మసీ విభాగంలో ఆచార్యులుగా విధులు నిర్వర్తిస్తున్న డా.సరస్వతి వ్యాధులను గుర్తించి నివారించడంలో వైద్యులకు, ఫార్మసిస్టులకు కృత్రిమ మేధస్సు ఎలా ఉపయోగపడుతుందనే అంశం మీద ఉపన్యాసం



ఇచ్చారు. ఇదే కార్యక్రమంలో మరొక అతిథిగా విచేసిన హైదరాబాద్‌లోని సీసీఎంబీ బయో సైన్సెస్ వ్యవస్థాపకులు డా.దినేష్ క్యాన్సర్‌ను గుర్తించడం, నివారించడంలో కృత్రిమ మేధస్సు ఉపయోగం గురించి ఉపన్యసించారు. తదనంతరం విద్యార్థులు వీరితో ముఖాముఖిలో పాల్గొని తమ సందేహాలని నివృత్తి చేసుకున్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిశోర్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో కృత్రిమ మేధస్సును వినియోగించి సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేసి సమాజానికి అండగా తమ విద్యార్థులను తీర్చి దిద్దటమే లక్ష్యంగా పని చేయాలని అధ్యాపకులు, విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. కృత్రిమ మేధస్సు నేడు ప్రపంచాన్ని శాసించే దిశగా అభివృద్ధి చెందుతోందని, ఈ రంగంలో ఉన్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజవర్ధన్, కోఆర్డినేటర్ డాక్టర్ గీతవాణి, అధ్యాపక సిబ్బంది పాల్గొనారు. కార్యక్రమానికి జేఎన్‌టీయ, ఎస్కేయ కర్నూలు, ఎమ్మిగనూరులోని ఫార్మసీ కళాశాలల నుండి సుమారు 140 మంది విద్యార్థులు హాజరయ్యారని, వారికి ఔషధ రంగంలో కృత్రిమ మేధస్సు అంశంపై ఓరల్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్ నిర్వహించారని ఆర్గనైజర్ డాక్టర్ రాజవర్ధన్ తెలిపారు. విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

విద్యార్థినిపై దాడి చేసిన నిందితున్ని ఉరి తీయాలి
బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కేశవ గౌడ్


అనంతపురం, అక్టోబర్ 31 దరువు న్యూస్ : రాప్తాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై విచక్షణా రహితంగా దాడి చేసిన నిందితున్ని వెంటనే ఉరి తీయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కేశవ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యార్థినిల పట్ల దాడులు ఎక్కువయ్యాయని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల ఒక మానవ రూపంలో ఉన్న రాక్షసుడు చెట్లను కోసే మిషన్ తీసుకొని వచ్చి తరగతి గదిలో ఉన్న



విద్యార్థినీల మధ్య వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ అతి కిరాతకంగా విద్యార్థినిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. మానవ మృగం దాడిలో మరొక విద్యార్థినికి తీవ్రమైన గాయాలు పాలవడం బాధాకరమన్నారు. విద్యార్థినిల పట్ల దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలతో పాటు వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన పట్ల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి నిందితునిపై కఠిన చర్యలు చేపట్టడంతోపాటు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.


విద్యార్థినిపై హత్యాయత్నాన్ని ఖండించిన జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం

అనంతపురం, అక్టోబర్ 31 దరువు న్యూస్ : రాప్తాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఒక విద్యార్థినిపై జరిగిన హత్యాయత్నం అత్యంత హేయమైన, ఆందోళనకరమైన ఘటన అని, ఈ అమానవీయ దాడిని అనంతపురం జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం తీవ్రంగా ఖండించింది. విద్యార్థుల్లో పెరుగుతున్న ఆవేశపూరిత ప్రవర్తన, హింసాత్మక ధోరణులు సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అంశాలు.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, పరస్పర గౌరవం, మానవీయత వంటి సద్గుణాలను పెంపొందించాల్సిన బాధ్యత విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, సమాజంపై ఉందన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థల్లో విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులు ఎలాంటి భయం, అభద్రతాభావం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా ప్రభుత్వం, విద్యాశాఖ, సంబంధిత అధికారులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు ఆమెకు, ఆమె కుటుంబ సభ్యులకు అవసరమైన రక్షణ, మానసిక ధైర్యాన్ని కల్పించాలని సంఘం నాయకులు కోరారు. భవిష్యత్తులో ఇలాంటి అమానవీయ ఘటనలు పునరావృతం కాకుండా విద్యాసంస్థల్లో భద్రతా వ్యవస్థను



మరింత పటిష్టం చేయాలని, విద్యార్థుల్లో నైతిక విలువలు, సంయమనం, మానవీయ దృక్పథం పెంపొందించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అనంతపురం జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ ఘటనపై సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రమణ రెడ్డి, గౌరవ సలహాదారు రామాంజనేయులు, కోశాధికారి రామచంద్ర, ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, సిటీ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, సిటీ జనరల్ సెక్రటరీ విజయ్ కుమార్ తదితర సంఘం నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఈ ఘటనను ఖండించారు.

యాడికి రామన్న గుడిసెల్లో గృహప్రవేశానికి హాజరైన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు



యాడికి దరువు న్యూస్ ప్రతినిధి అక్టోబర్ (31) : యాడికి మండలం రామన్న గుడిసెలు గ్రామంలో గృహ ప్రవేశం కార్యక్రమం అలాగే అదే గ్రామంలో వీజ్ఞెష ఓజ్ఞెష ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న యాడికి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు అన్నగారు అలాగే్ జ్ఞెష అభ్యర్థి మాదాల రామకృష్ణ పరమహంస గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో యాడికి 6 ఎజ్ఞెష భర్త దస్తగిరి రామాంజనేయలురెడ్డి పేరం చలపతి రెడ్డి సుబ్బారెడ్డి భాస్కర్ రెడ్డి బూషి సత్య రంగయ్య చిన్న సుద్దాల రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



అనంతపురం, అక్టోబర్ 31 దరువు న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి విద్యా మందిరం వారితో కలిసి నగదు ఆర్థిక సహాయం, ట్రస్ట్ ద్వారా రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులను చైర్‌పర్సన్ నిర్మలమురళి అందజేశారు. రేణుకాకు వారి భర్త అనారోగ్య పరిస్థితి వల్ల ఇబ్బంది పడుతున్నారని, ఆమెకు సరస్వతీ విద్యా మందిరంలోని ఆచార్యులు, మాతాజీలు కలిసి కొంత ధనం, ట్రస్ట్ ద్వారా రెండు నెలలకు సరిపడా 34 రకాల నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఉన్న వారికి స్నేహితులు, బంధువులు, తెలిసినవారు చేతనైనంత సహాయం చేయాలన్నారు. చేయి చేయి కలిస్తే వారికి ఒక చేయూత అవుతుందన్నారు. కష్టం ఏ ఇంటికి ఏ రూపంలో అయినా రావచ్చు.. అలాంటి పరిస్థితుల్లో చూస్తూ ఊరుకోకుండా వీలున్నంత సహాయం అందజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవాగుణంతో మెలగాలని కోరారు. మన ఇంటిలో ఉన్న చిన్న పిల్లలకు చిన్నప్పటి నుంచి ఇతరులకు సేవా సహాయం చేసే విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆచార్యులు, మాతాజీలు తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థినిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

అనంతపురం, అక్టోబర్ 31 దరువు న్యూస్ : అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిపై దుండగులు దాడి చేయడం చాలా బాధాకరమని బీసీవై విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిపై



తరగతి గదిలోకి దుండగులు ప్రవేశించి చెక్క మొద్దులు కోసే మిషన్ (రంపం)తో దాడికి పాల్పడ్డారంటే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కనీసం చదువుకుంటున్న విద్యార్థినులకు రక్షణ లేకుండా ఉందంటే, తక్షణమే ఈ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినీలకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకే వెళ్లి విద్యార్థులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు చేస్తుంటే, ఈ రాష్ట్రంలో ఒక మహిళ హోం మినిస్టర్ ఉన్నా స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలకు కూతవేటకు దూరంలోనే పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయం ఉన్నప్పటికీ ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం దారుణమన్నారు. తక్షణమే ఈ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ విద్యార్థిని కుటుంబానికి అండగా ఉంటూ.. ఆ విద్యార్థినిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ భద్రతా వైఫల్యం.. ఆడ పిల్లలకు రక్షణ కరువైంది..



అనంతపురం, అక్టోబర్ 31 దరువు న్యూస్ : రాప్తాడు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై ఎలక్ట్రిక్ రంపంతో జరిగిన దాడిని అఖిల భారత యువజన సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఆడపిల్లలకు కనీస రక్షణ లేకుండా పోయిందని, ప్రభుత్వ భద్రతా వ్యవస్థ వైఫల్యం వల్ల విద్యార్థినులు పాఠశాలల్లో సైతం భయాందోళనల మధ్య చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుకునే పాఠశాలల్లోకి మారణాయుధాలతో వ్యక్తులు ప్రవేశించి దాడులకు పాల్పడుతుంటే ప్రభుత్వ యంత్రాంగం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఆడపిల్లలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా పాఠశాలల్లో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించి, వారి కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం ప్రకటించాలని కోరారు.నిందితుడిపై వేగవంతమైన విచారణ జరిపి కఠిన శిక్ష విధించాలని, రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం


గుడిపాల,అక్టోబర్ 31(దరువు న్యూస్):జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 5న జరగనున్న రెండో సాధారణ ఎన్నికల్లో భాగంగా గుడిపాల మండల పరిషత్ పరిధిలోని జడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు రిటర్నింగ్ అధికారి పెంచల కిషోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నవంబర్ 1, 2 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గుడిపాల మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయవచ్చని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటూ గుడిపాల మండల పరిధిలో ఓటు హక్కు కలిగిన పోలింగ్ సిబ్బంది తమ దరఖాస్తుతో పాటు ఎన్నికల విధుల ఉత్తర్వులు, ఓటరు గుర్తింపు కార్డు జిరాక్స్ ప్రతులను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని సూచించారు.

టీడీపీ అభ్యర్థి మేనక జోరుగా ప్రచారం



గుడిపాల,అక్టోబర్ 31(దరువు న్యూస్): గుడిపాల మండలం వసంతాపురం తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి మేనక ప్రేమ్‌కుమార్ శనివారం బొజ్జవారిపల్లి, కుప్పిగానిపల్లి,కండ్రిగ గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉమ్మడి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ తనకు మద్దతు తెలిపి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మేనక ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నెలకొన్న సమస్యలపై తనకు అవగాహన ఉందని తెలిపారు. ఎంపీటీసీగా తనను గెలిపిస్తే గ్రామాల్లోని ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు.రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

నేను మీవాడిని.. నన్ను గెలిపించండి



గుడిపాల,అక్టోబర్ 31(దరువు న్యూస్):గుడిపాల మండలం వసంతాపురం వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి రజినీకాంత్, జడ్పీటీసీ అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి శనివారం నరహరిపేట, పెద్ద దళవాయిపల్లి,చిన్న దళవాయిపల్లి గ్రామాల్లో ఉమ్మడి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ తమకు మద్దతు తెలిపి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి రజినీకాంత్ మాట్లాడుతూ “నేను మీవాడిని.. మీలో ఒకడిగా ఉంటూ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను.నన్ను ఆదరించి ఎంపీటీసీగా గెలిపించండి” అని గ్రామస్థులను కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.జడ్పీటీసీ అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి కూడా ఓటర్లను కలిసి తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీటీసీగా ఒక్క అవకాశం ఇవ్వండి



గుడిపాల,అక్టోబర్ 31 (దరువు న్యూస్):గుడిపాల మండలంలోని 197 రామాపురం ఎంపీటీసీ సెగ్మెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మలర్‌కొడి శనివారం సింగరపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఓటర్లను కలుసుకుని తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.ఎంపీటీసీగా తనకు ఒక్క అవకాశం కల్పించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మలర్‌కొడి ప్రజలను కోరారు. ప్రజల ఆదరణతో ఎన్నికల్లో విజయం సాధించి ఎంపీటీసీగా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలు తనకు మద్దతుగా నిలవాలని కోరుతూ ప్రచారం కొనసాగించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జనార్ధన్, కుమార్ తదితరులు పాల్గొని అభ్యర్థి మలర్‌కొడికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

చదువు తల్లిపై రంపం వేటు

బడి పిల్లలకు రక్షణ ఇవ్వలేని వ్యవస్థలు!

దారి తప్పుతున్న యువత.. పాలచర్ల ముత్యాలు..

దరువు న్యూస్ న్యూస్:31: రాప్తాడులో జరిగింది ఒక దాడి కాదు, చదువు తల్లి గుండెల్లోనే రంపాన్ని దించిన దారుణం. పదవ తరగతి చదువుతున్న ఒక చిన్నారి, క్లాస్ రూమ్ లో టీచర్ పాఠం చెబుతుంటే, తోటి విద్యార్థులు చూస్తుండగానే... చెట్లను కోసే ఎలక్ట్రిక్ రంపంతో వచ్చి, ఆ చిన్నారి శరీరాన్ని ముక్కలు చేయాలనే రాక్షస ఆలోచనతో దాడి చేశాడు ఒక నర రూప రాక్షసుడు. తరగతి గది రక్తమయం – టీచర్లు, విద్యార్థులు భయభ్రాంతులు! ఆ దృశ్యాన్ని చూసిన టీచర్లు, పిల్లలు ఏం చేయాలో తెలియక స్తంభించిపోయారు. చేతిలో రంపం ఉన్న రాక్షసుడి ముందు వారి అరుపులు కూడా వినిపించలేదు. పాఠశాల అంటేనే సరస్వతి దేవాలయం, అలాంటి దేవాలయాన్ని కూడా కాపాడలేని వ్యవస్థలు ఏం చేస్తున్నాయి. దారి తప్పుతున్న యువత – ఇది సమాజానికి హెచ్చరిక! ధర్మవరం మండలం నాగలూరుకు చెందిన నిందితుడు హేమంత్, కేవలం 21 ఏళ్ల యువకుడు. ప్రేమ తిరస్కరించిందని ఒక చిన్నారి జీవితాన్ని నాశనం చేయాలనుకోవడం... ఇది ప్రేమ కాదు, ఇది మానసిక రాక్షసత్వం. సినిమాలు, సోషల్ మీడియా ప్రభావంతో యువత దారి తప్పుతోంది. ఇది ప్రతి తల్లిదండ్రులు ఆలోచించాల్సిన విషయం. మా డిమాండ్ – ఈ నర రూప రాక్షసుడిని వెంటనే ఎన్ కౌంటర్ చేయాలి! ఇలాంటి మృగాన్ని మరో బిడ్డపై దాడి చేయకుండా ఉండాలంటే, ఇలాంటి వారికి ఎన్ కౌంటర్ చేయాలి చట్టం ప్రకారం కఠినాతి కఠిన శిక్ష పడేలా, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసు నడిపి ఉరి శిక్ష వేయాలని, బాధిత బాలికకు ప్రభుత్వం మెరుగైన వైద్యం, నష్ట పరిహారం ఇవ్వాలని. టిడిపి హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి ముత్యాలు డిమాండ్ చేశారు...

ప్రశాంత పోలింగ్‌కు పోలీసుల పటిష్ఠ బందోబస్తు



చిత్తూరు,అక్టోబర్ 31(దరువు న్యూస్):స్థానిక మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) మహబూబ్ బాషా సూచించారు.ప్రజాస్వామ్య భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీసుల అప్రమత్తతతో పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగిసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఆదివారం జరగనున్న స్థానిక మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బందోబస్తుకు కేటాయించిన పోలీసు అధికారులు, రూట్ ఆఫీసర్లు, సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించి విధులపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల బందోబస్తు సిబ్బంది, మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్, క్యూఆర్‌టీ, ప్రత్యేక స్ట్రైకింగ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తే అవకాశం ఉంటే వెంటనే ఉన్నతాధికారులు, ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు.చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ జె. వెంకటనారాయణ మాట్లాడుతూ పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఓటర్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, క్యూలైన్ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేకుండా బందోబస్తు సిబ్బంది పోలింగ్ స్టేషన్లలోకి ప్రవేశించరాదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు గుంపులుగా గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ ముగిసిన అనంతరం ఓటింగ్ యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించే వరకు పటిష్ఠ భద్రత కల్పించాలని ఆదేశించారు. ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, సమన్వయం, బాధ్యతతో విధులు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలని అధికారులు సూచించారు.ఈ సమావేశంలో ఏఆర్ డీఎస్పీ రామకృష్ణ, సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆదరిస్తే జడ్పీ చైర్మన్ అవుతా!

గుడిపాల మండల అభివృద్ధికి కృషి చేస్తా జడ్పీటీసీ అభ్యర్థి మమతశ్రీ



గుడిపాల,అక్టోబర్ 31(దరువు న్యూస్):గుడిపాల మండల ప్రజలు ఆదరించి తనను జడ్పీటీసీగా గెలిపిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవకాశం కల్పిస్తే చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తానని టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి మమతశ్రీ అన్నారు. శనివారం మండలంలోని నంగమంగళం,పానాటూరు గ్రామాల్లో ఎంపీటీసీ అభ్యర్థులు సంగీత, జయ చిత్రతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో టీడీపీ సీనియర్ నాయకురాలు సీకే లావణ్య, ఎమ్మెల్యే స-తీమణి ప్రతిమ పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా ఓటర్లను కలిశారు.పానాటూరులో ప్రచారంలో భాగంగా బజ్జి బోండా అంగడి వద్దకు వెళ్లిన అభ్యర్థులు, నాయకులు అక్కడి వారితో కొద్దిసేపు మమేకమయ్యారు. వారితో కలిసి బజ్జీలు, బోండాలు తయారు చేసి, అనంతరం వాటిని రుచి చూశారు. ఈ సందర్భంగా స్థానికులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి ఆదరణ కోరారు.ఈ సందర్భంగా మమతశ్రీ మాట్లాడుతూ గుడిపాల మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జడ్పీటీసీగా గెలిచిన అనంతరం ముఖ్యమంత్రి అవకాశం కల్పిస్తే జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి చిత్తూరు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్బా నాయుడు, అనిల్, దీపశ్రీ, ఉదయ, గోళ్ళ

రైతులు అప్రమత్తంగా ఉండాలి మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, అక్టోబర్ 31 (దరువు న్యూస్): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి తుఫానుగా మారే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం నవంబర్ 2వ తేదీ సాయంత్రానికి తుఫాను ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపించే అవకాశం ఉందని, నవంబర్ 2, 3 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని తెలిపారు.భారీ వర్షాల వల్ల పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులు ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. వరి, పత్తి, మిర్చి, ఉద్యాన పంటల పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువలను సిద్ధం చేసుకోవాలని, కోతలు పూర్తయిన పంట ఉత్పత్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించి తడవకుండా కాపాడుకోవాలని కోరారు. వాతావరణ పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు పంట కోతలు, పురుగుమందుల పిచికారీ, ఎరువుల వినియోగాన్ని వాయిదా వేసుకోవాలని సూచించారు.బలమైన గాలులు, పిడుగులు పడే సమ-యంలో రైతులు పొలాల్లోకి వెళ్లవద్దని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని తెలిపారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా వాతావరణ శాఖ హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి రైతులకు అవసరమైన సూచనలు అందించాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించే సాంకేతిక సలహాలు ఇవ్వాలని, అవసరమైన విత్తనాలు, ఇతర వ్యవసాయ ఉ-త్పాదకాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి రైతుల నుంచి వచ్చే సమాచారంపై వెంటనే స్పందించాలని అధికారులకు తెలిపారు.ఇటీవల తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు మరోసారి వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధైర్యపడవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ప్రాధాన్యమని, ప్రతి రైతుకు అండగా నిలవాలని అధికారులకు సూచించారు. వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసే తాజా సూచనలను రైతులందరికీ చేరవేస్తూ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

ప్రయాణం ఎటువైపు? మధుసూదన్ రాజకీయ ఆసక్తిపై ఎదురుచూపు

గుడిపాల రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేవనుందా?

నేడు ఆత్మీయ సమావేశం



గుడిపాల,అక్టోబర్ 31(దరువు న్యూస్):గుడిపాల మండల రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామానికి వేదిక సిద్ధమవుతోంది. మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు, బలిజ సంఘం చిత్తూరు జిల్లా నాయకుడు కుప్పిగానిపల్లి గ్రామానికి చెందిన ఓ.యం.పి. మధు-సూదన్‌రావు తదుపరి రాజకీయ అడుగు ఏమిటన్న దానిపై స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.ప్రస్తుతం తాను కొనసాగుతున్న వైఎస్సా-ర్‌సీపీలో తనకు న్యాయం జరగడం లేదని, తగిన గుర్తింపు లభించడం లేదని మధుసూదన్‌రావు స్వ-యంగా వెల్లడించడం ఈ చర్చకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. గతంలో సర్పంచ్, ఎంపీటీసీగా పనిచేసిన అనుభవంతో పాటు పార్టీ రాష్ట్ర స్థాయి బాధ్యతలు, బలిజ సంఘం నాయకుడిగా ఆయనకున్న పరిచయాలు, రాజకీయ సంబంధాలు తదుపరి నిర్ణయంపై ఆసక్తిని పెంచుతున్నాయి.ఈ నేపథ్యంలో నవంబర్ 1వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు కందగిరి కొండ ఎదురుగా ఉన్న తన తండ్రి స్వర్గీయ ఓ.యం. పండరినాథం గారి స్థలంలో మిత్రులు, బంధువులు, ఆత్మీయులతో సమావేశం నిర్వహించనున్నారు. రాజకీయాల్లో నిబద్ధత, నిస్వార్థం, నిజాయతీతో కూడిన విలువలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలన్నదే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని ఆయన ఆహ్వానంలో పేర్కొన్నారు.ఈ సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, గుడిపాల మండలంలో పార్టీ రాజకీయాలు, తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణ, అనుచరులు మరియు ఆత్మీయుల అభిప్రాయాలపై చర్చించే అవకాశం ఉంది. వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతారా? పార్టీ నాయకత్వం నుంచి తనకు ఆశించిన గుర్తింపు లభిస్తుందా? లేక మరో రాజకీయ వేదికను ఎంచుకుంటారా? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.ముఖ్యంగా బలిజ సామాజికవర్గంలో ఆయనకున్న పరిచయాలు, రాజకీయ అనుభవం దృష్ట్యా ఆయన తీసుకునే నిర్ణయం మండల రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న ఆసక్తి నెలకొంది. అయితే ఇతర పార్టీల్లో చేరికపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.నేటి సమావేశం కేవలం ఆత్మీయుల సమాలోచనకే పరిమితమవుతుందా? లేక మధుసూదన్‌రావు రాజకీయ భవిష్యత్‌కు సంబంధించి కీలక నిర్ణయానికి వేదిక అవుతుందా? అన్నది వేచి చూడాలి. ఆయన తదుపరి రాజకీయ ప్రయాణం ఏ దిశగా సాగుతుందో సమావేశం అనంతరం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

Edior,Printed, Published and Owned by R SIVA SRINIVASA KUMAR Published from D.no 11/792, Obuladeva Nagar, Anantapuram- 515001, Printed from RADHIKA OFFSET PRINTERS H.NO. 14/784, RAJ TOWERS BUILDING, KAMALA NAGAR, ANANTAPUR- 515001.